**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ**
**తేదీ : ఏప్రిల్ 10, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులను ఆదుకోవాలని కోరుతూ...**

చేపలు, రొయ్యలు గుడ్లు పెట్టే సమయం కాబట్టి ఏప్రిల్ 15 నుండి 60 రోజుల పాటు సముద్రంపై చేపల వేటను నిషేధిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనివలన చేపల వేట జీవనాధారంగా వున్న మత్స్యకారులు ఉపాధి కోల్పోతున్నారు. ఈ కుటుంబాలకు వేట నిషేద కాలంలో ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని కోరుతున్నాను.

మత్స్యకారులతోపాటు చేపలు అమ్ముకునేవారు, ప్రాసెసింగ్ కార్మికులు బోట్లు పెట్టేవారు మొదలగు అనుబంధ వృత్తులమీద రాష్ట్రంలో 9 కోస్తా జిల్లాల్లో 609 గ్రామాలలో దాదాపు 10 లక్షల కుటుంబాలు ఆధారపడి బతుకుతున్నాయి. వీరికి వేట తప్ప వేరే జీవనం తెలియదు. గత సంవత్సరం నిషేధ సమయంలో కుటుంబానికి 30 కిలోల బియ్యం, కేవలం 2వేలు నగదు ఇచ్చి అక్కడితో ప్రభుత్వం చేతులు దులుపుకుంటోంది. అదికూడా కొన్ని ప్రాంతాలకే పరిమితంగా ఇస్తున్నారు. బోటు రిజిస్ట్రేషన్ కాలేదని, రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేసుకోలేదని, ఇంజన్‌బోటు కాదని లేదా దరఖాస్తు చేసుకొనే గడువు అయిపోయిందనే పేరుతో మత్స్య కార్మికులకు ఇచ్చే కొద్దిపాటి సహాయాన్ని కూడా అందకుండా చేస్తున్నారు. పొరుగున ఉన్న ఒరిస్సా, తమిళనాడు, పాండిచ్చేరి ప్రభుత్వాలు మత్స్యవేట నిషేధ సమయంలో మత్స్యకార్మిక కుటుంబాల అవసరానికి సరిపడా బియ్యం, పప్పులు, నగదు అందజేస్తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా మత్స్యకార్మిక కుటుంబాలకు ఇతర రాష్ట్రాల్లో ఇచ్చినంత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మత్స్యకార్మికులకు వేట నిషేధ సమయంలో కుటుంబానికి 6వేల నగదు, బియ్యం, పప్పు, కిరోసిన్ ఇవ్వాలి. బోటు రెన్యువల్ లైసెన్సుతో నిమిత్తం లేకుండా ప్రతి కుటుంబానికి పరిహారం ఇవ్వాలి. సముద్రంలో మత్స్య సంపదకు ముప్పు తెస్తున్న సముద్రతీరంలో విషతుల్య పరిశ్రమలను తీసివేయాలి. మత్స్యకారులందరికీ మరబోట్లకు సబ్సిడీతో డీసిల్ ఇవ్వాలి. ఓ.ఎన్.జి.సి. బాంబింగ్ చేస్తున్న ప్రాంతాల్లో కుటుంబాలకు నష్ట పరిహారం, పాడైన వలలు, బోట్లకు నష్ట పరిహారం ఇవ్వాలి. నిర్భంధ చర్యలు ఆపి రక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.**

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి